



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 257 | ఏప్రిల్ 5 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!






**కల్తీ మామిడి పండ్లపై జాగ్రత్తగా ఉండాలని సూచించిన సీపీ సజ్జనార్**

**విషపు కోరలు దాగి ఉన్నాయన్న వాస్తవాన్ని విస్మరించొద్దని హెచ్చరిక**

**కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలు ఉపయోగిస్తున్నారని వెల్లడి**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**

ఈ వేసవిలో నిగనిగలాడుతూ కనిపించే ఈ మామిడి ఫలాల మాటున ప్రాణాంతకమైన విషపు కోరలు దాగి ఉన్నాయన్న వాస్తవాన్ని మర్చిపోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు కొందరు స్వార్థపరులైన వ్యాపారులు డబ్బుల కక్కుర్తి కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు సహజ రీతిలో పక్వానికి రావాల్సిన మామిడిని కాల్షియం కార్బైడ్ వంటి కెమికల్స్ వినియోగించి కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారని సజ్జనార్ వెల్లడించారు రోడ్డు పక్కన బండ్లపై నిగనిగలాడుతూ, గోల్డెన్ కలర్ లో కంటికి అత్యంత ఆకర్షణీయంగా కనిపించే ప్రతి పండూ నాణ్యమైనదే అనుకొని కొనడమంటే అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవడమేనంటూ పోస్టు చేశారు .

**తింటే అనర్థమే!**

సాధారణంగా సహజంగా పండిన పండు అంతటా ఒకే రంగులో ఉండదని సీపీ సజ్జనార్ అన్నారు కానీ రసాయనాలతో మగ్గించిన పండ్ల పైన పసుపు పచ్చగా ఉండి, లోపల మాత్రం పచ్చిగా ఉండి విషతుల్యంగా మారుతాయని చెప్పారు ఇలాంటి పండ్లను తినడం వల్ల గొంతు దగ్గర మంట, వాంతులు, విరేచనాలు, కడుపులో వికారం




## ఏప్రిల్ 6న రూ.500కోట్ల ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**

ఏప్రిల్ 6న రూ.500కోట్ల ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యంగా బాసర సరస్వతి ఆలయ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించనున్నారు. దీని కోసం రూ.300 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్‌లో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు.



## ఆ రెండు కూటములు మోసపూరితమైనవి: ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగిన విజయ్



నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ పుదుచ్చేరి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రజలతో మమేకమై, వారిలో ఒకరిగా నిలబడే అభ్యర్థులనే తమ పార్టీ బరిలోకి దించిందని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 9న 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ప్రచారానికి కేవలం నాలుగు రోజులే మిగిలి ఉండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.శనివారం తట్టన్‌చావడి

## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి?

**ప్రజాస్వామ్యంపై సీఎం రేవంత్ రెడ్డి చేయించిన దాడి: మాజీ మంత్రి హరీష్ రావు!**



**మన దునియా,సిద్దిపేట జిల్లా:ఏప్రిల్ 04**

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు,

## కేరళ తెలంగాణ మధ్య నిప్పు రాజుకుంది

**మన దునియా,కేరళ:ఏప్రిల్ 04**

కేరళ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫు స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కేరళలోని ఎల్‌డీఎఫ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పేదలను పట్టించుకోవడంలేదని.. బీజేపీతో అంటగాకుతున్న సీఎం విజయన్.. రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని వ్యాఖ్యానించారు. కేరళలో నిరుద్యోగం ప్రబలుతోందని.. పాలన కూడా గాడి తప్పిందని వ్యాఖ్యానించారు. అయితే.. ఈ వ్యాఖ్యలకు విజయన్ సూటిగా బదులిస్తూ..




మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఆ రెండు కూటములు మోసపూరితమైనవి: ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగిన విజయ్

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో విజయ్ ప్రసంగించారు. ఈ సభకు భారీ సంఖ్యలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. అంతకుముందు ఆయన నిర్వహించిన రోడ్‌షోకు పోలీసులు నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సేపు కొనసాగినట్లు సమాచారం. తన పార్టీ పుదుచ్చేరిలో పోటీ చేయడం ఇదే మొదటిసారని గుర్తుచేసిన విజయ్, రాజకీయ నేపథ్యం చూసి కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలతో సంబంధాలున్న వారికే టికెట్లు కేటాయించామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యర్థి కూటములపై విజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎంకే–కాంగ్రెస్ కూటమిని ఉద్దేశిస్తూ, కాంగ్రెస్ అనేకసార్లు, డీఎంకే మూడుసార్లు పుదుచ్చేరిని పాలించినప్పటికీ, ప్రస్తుత వారి కూటమి కేవలం పేరుకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఆ కూటమిలోని నేతలు ప్రజలనే కాకుండా సొంత నాయకత్వాన్నే మోసం చేశారని, ఇది హాస్యాస్పదంగా మారిందని ఆరోపించారు. అదే సమయంలో ఎన్ఆర్ కాంగ్రెస్–బీజేపీ కూటమిపైనా ఆయన విమర్శలు చేశారు. దీనిని బలహీనమైన, అవకాశవాద కూటమిగా అభివర్ణించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వారు తన పార్టీ పేరును వాడుకుంటున్నారని ఆరోపణలు చేశారు. కేంద్రంలో వేర్వేరు సమయాల్లో అధికారంలో ఉన్నప్పటికీ, పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పించడంలో కాంగ్రెస్, బీజేపీ ఎందుకు విఫలమయ్యాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే, పుదుచ్చేరికి రాష్ట్ర హోదా సాధించడానికి 100 శాతం కృషి చేస్తామని ఆయన బలంగా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ఏర్పడితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రభుత్వంలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని విజయ్ వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికలు "మోసపూరిత కూటములకు", "ప్రజా ఆధారిత పాలనకు" మధ్య జరుగుతున్న పోరాటమని అభివర్ణించారు. ఈ రెండు ప్రధాన కూటములను తిరస్కరించి, తమ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. "పుదుచ్చేరికి సుపరిపాలన అవసరం. మాకు అవకాశం ఇవ్వండి, మీకు అండగా నిలుస్తాం" అని విజయ్ పిలుపునిచ్చారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం... బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది. కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది: ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం




షార్ట్స్‌లో చూడండిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి. "ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి" అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కేరళ తెలంగాణ మధ్య నిప్పు రాజుకుంది

(మొదటి పేజీ తరువాయి)

సెగ పెంచేశారు.

**మీరు మాదగ్గర నేర్చుకుంటున్నారు!**

కేరళలో జరుగుతున్న పాలనను అధ్యయనం చేసేందుకు ఇటీవల తెలంగాణ అధికారులు తిరువనంతపురం వచ్చి.. రెండు రోజుల పాటు అధ్యయనం చేశారని సీఎం విజయన్ ప్రస్తావించారు. -మీకు పాలన చేతనైతే.. మా దగ్గరకు ఎందుకు వచ్చారు" అని నిలదీశారు. ముఖ్యంగా భూముల రికార్డుల సేకరణ, భద్రత వంటి అంశాలపై గత ఏడాది తెలంగాణ అధికారులు కేరళకు వెళ్లారు. ఈ విషయాన్ని విజయన్ ప్రస్తావిస్తూ.. రేవంత్ సర్కారుపై నిప్పులు చెరిగారు.

**పేదలపై బుల్‌డోజర్!**

పేదలను గాలికి వదిలేస్తున్నారన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను అంతే తీవ్రంగా విజయన్ తిప్పికొట్టారు. "పేదల ఇళ్లపైకి మీరు బుల్ డోజర్లు పంపిస్తున్నారు. (మూసీ ప్రక్షాళనలో భాగంగా.. హైడ్రా చర్యలు) మీరు మాకు చెబుతున్నారు. పేదలను ఎలా ట్రీట్ చేయాలో మీ నుంచి మేం నేర్చుకోవాలా?" అని వ్యాఖ్యానించారు. "తెలంగాణలో పేదలకు నిలువ నీడ తీసేస్తున్న ఒకాయన.. మనకు పాఠాలు చెప్పేందుకు వచ్చారు." అని ఎద్దేవా చేశారు. కేరల అన్నిరంగాల్లోనూ సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి సాధిస్తోందని అన్నారు.

**అవినీతిలో మీరే ముందు!**

ఇక, కేరళలో అవినీతి పెరిగిపోయిందన్న రేవంత్ వ్యాఖ్యలను కూడా కేరళ సీఎం తిప్పికొట్టారు. "ఎవరి లెక్కలు ఏంటో చెబుతా" అంటూ.. ఆయన నీతి ఆయోగ్ గణాంకాలను వెల్లడించారు. దేశంలో అతితక్కువ అవినీతి ఉన్న రాష్ట్రం కేరళ అని నీతి ఆయోగే చెప్పిందన్నారు. అవినీతి తక్కువ ఉన్న రాష్ట్రాల జాబితాలో కేరళ 1వ స్థానంలో ఉంటే.. తెలంగాణ 6వ స్థానంలో ఉందన్నారు. దీనిని బట్టి ఎవరి రాష్ట్రంలో ఎవరు అవినీతి చేస్తున్నారో తెలియడం లేదా? అని ప్రశ్నించారు.

తెలంగాణే పేదరికానికి కేరాఫ్..

కేరళలో పేదరికం పెరుగుతోందని.. సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపైనా విజయన్ మండిపడ్డారు. కేరళలో పేదరికం 0.55 శాతమని.. అదే తెలంగాణలో 5.88 శాతంగా ఉందన్నారు. ఇది రేవంత్‌కు మచ్చగా కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా కేరళలో అక్షరాస్యత 95.3 శాతం ఉండగా, తెలంగాణలో 76.9 శాతం వద్దే ఆగిపోయిందని వ్యాఖ్యానించారు. కేవలం కొందరి ప్రోద్బలంతో రాజకీయ విమర్శలు చేసేందుకు మాత్రమే రేవంత్ వచ్చారని వ్యాఖ్యానించారు. నిజాలు తెలుసుకుంటే.. ఆయన ఎల్ డీఎఫ్ తరఫునే ప్రచారం చేస్తారని విజయన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!

(మొదటి పేజీ తరువాయి)

వంటి తక్షణ సమస్యలతో పాటు, దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ దెబ్బతినడం, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు

కల్తీపై హెచ్-ఫాస్ట్ నిఘా

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి కల్తీ వ్యాపారుల పట్ల హైదరాబాద్ పోలీస్ విభాగం ఇప్పటికే ఉక్కుపాదం మోపుతోందని సజ్జనార్ స్పష్టం చేశారు కల్తీ మామిడి పండ్లపైనా హెచ్-ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్) పటిష్టమైన నిఘా ఉంచుతోందని అన్నారు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ప్రజలు రూపాన్ని చూసి మోసపోకుండా, సహజత్వాన్ని గుర్తించి పండ్లను కొనుగోలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు అసహజమైన రంగు, రసాయన వాసన, వింత రుచి కలిగిన మామిడి పండ్ల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు పండ్లపై అసాధారణ మచ్చలున్నా లేదా బేకింగ్ సోడా నీటిలో కడిగినప్పుడు రంగు మారినా అవి ఆరోగ్యానికి చాలా హానికరమని గ్రహించాలని సూచించారు కల్తీ మామిడి పండ్ల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 87126 61212 కు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు



7 టన్నుల మామిడి పండ్లు స్వాధీనం

హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌లోని గోదాంలో హెచ్ ఫాస్ట్ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు మామిడిపళ్లను హానికర రసాయనాలతో మక్కపెడుతున్న వ్యాపారి గోదాంలో సుమారు 7 టన్నుల మామిడిపండ్లు స్వాధీనం చేసుకున్నారు గోదాం నిర్వాహకులు జమీల్, ఫరీద్‌పై కేసు నమోదు చేసి గోదాంను సీజ్ చేశారు

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి?

ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అన్నారు. పట్టపగలు అధికార మదం తో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందన్నారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యా లయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియాపై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూడ మరో వైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూడ గూండా రాజ్యం అమలు చేస్తారా? సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూడ పాలనను గాలికి వదిలేసారా? ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటేడ ఇక్కడ పాలనను ఎవరు చేశారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ



అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూ నే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటాం. అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తు న్నాం." అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

# భీంపల్లి యువకుడు టాలీవుడ్‌లో దర్శకుడిగా అరంగేట్రం

**రామానాయుడు స్టూడియోలో నూతన తెలుగు చిత్ర పూజా కార్యక్రమాలు**

**దిగ్గజ నటుడు శ్రీహరి కుమారుడు హీరోగా, భీంపల్లి వాసి బండ రమేష్ దర్శకత్వం**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్. కమలాపూర్**




కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన యువ దర్శకుడు బండ రమేష్ (స్క్రీన్ నేమ్: రామ్ నందన్) టాలీవుడ్‌లో దర్శకుడిగా అరంగేట్రం చేయడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది.గత 15 సంవత్సరాలుగా చిత్రసీమలో కృషి చేస్తున్న బండ రమేష్, పలువురు అగ్రశ్రేణి దర్శకుల వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసి మంచి అనుభవం సంపాదించారు. తన ప్రతిభతో ముందుకు సాగుతూ ఇటీవల ఒక అరబిక్ చిత్రానికి దర్శకత్వం వహించి సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఇప్పుడు ఆయన తెలుగు సినీ పరిశ్రమలో దర్శకుడిగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన దర్శకత్వంలో రూపొందబోయే



నూతన తెలుగు చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్ లో వైభవంగా నిర్వహించారు.ఈ చిత్రంలో ప్రముఖ నటుడు శ్రీహరి కుమారుడు హీరోగా నటించనుండగా, బండ రమేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ హీరో సాయి ధరమ్ తేజ్ మరియు ప్రముఖ నటి నిహారిక కొణిదెల హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామానికి చెందిన యువకుడు టాలీవుడ్‌లో దర్శకుడిగా అవకాశం పొందడం పట్ల భీంపల్లి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిత్రులు, అభిమానులు బండ రమేష్‌కు అభినందనలు తెలుపుతూ సినీ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.గ్రామం నుంచి టాలీవుడ్ వరకు,భీంపల్లి యువ దర్శకుడి విజయ యాత్ర ప్రారంభం అవడం విశేషంగా మారింది

# ప్రియురాలు ఫోన్ బ్లాక్ చేసిందని.. హైటెన్షన్ టవర్ ఎక్కిన యువకుడు

**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా:ధర్మరావుపేట: ఏప్రిల్ 04**

ప్రియురాలు ఫోన్ బ్లాక్ చేసిందని.. హైటెన్షన్ టవర్ ఎక్కిన యువకుడు తెలంగాణ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన సూర రాజు అనే యువకుడు, తన ప్రియురాలు ఫోన్ నంబర్ బ్లాక్ చేయడంతో శుక్రవారం మోరంచపల్లి సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కాడు. ఆమె మాట్లాడితేనే దిగుతానని మొండికేశాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, గణపురం సీఐ కర్ణాకర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడికి నచ్చజెప్పి కిందకు దించారు. ఈ ఘటనతో సుమారు రెండు



గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది.

# జహూర్ ఇక్బాల్ గ్యాంగ్ ఘాతుకం.. యువకుడి కిడ్నాప్.. కర్రలతో దాడి

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**

అత్తాపూర్ ప్రాంతంలో జహూర్ ఇక్బాల్ గ్యాంగ్ మరోసారి రెచ్చిపోయింది. సద్దాం అనే యువకుడిని బైక్‌పై కిడ్నాప్ చేసి, చింతల్‌మెట్ ప్రాంతానికి తీసుకెళ్లి దారుణంగా దాడికి పాల్పడింది. సిద్దాంపై పిడి గుద్దుల వర్షం కురిపించడంతో పాటు.. కర్రలతో విచక్షణారహితంగా చితకబాది తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటన సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అయింది. అందరూ చూస్తుండగానే గ్యాంగ్ ఈ దారుణానికి పాల్పడింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు.గ్యాంగ్ దాడిలో తీవ్రంగా గాయపడిన సద్దాంను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. స్థానికులు 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన వెంటనే గ్యాంగ్ సభ్యులు అక్కడి నుంచి పారిపోయారు. దాడిలో ఉపయోగించిన కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై సద్దాం కుటుంబ సభ్యులు



అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. 25 మంది గ్యాంగ్ సభ్యులు ఈ దాడికి పాల్పడ్డారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు..

# యువకుడిని రాళ్లతో కొట్టి చంపిన దుండగులు

**మన దునియా,నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ:ఏప్రిల్ 04**

యువకుడిని రాళ్లతో కొట్టి చంపిన దుండగులు తెలంగాణ : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువకుడిని అతి కిరాతకంగా హత్య చేశారు. కారులో వెళ్తున్న యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు టిప్పర్ తో వెంబడించి ఢీకొట్టారు. అనంతరం తీవ్రంగా గాయపడిన యువకుడిని రాళ్లతో కొట్టి చంపారు. మృతుడిని వెల్దండకు చెందిన రుద్రాక్షల మహేశ్ గా గుర్తించారు. పాత కక్షలతోనే హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# లింగ నిర్ధారణపై కఠిన చర్యలు..... వరంగల్ సీపీ హెచ్చరిక..

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 04**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ మేరకు కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, వెల్లడించడం లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ విధమైన అక్రమ చర్యలు ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ జరుగుతున్నట్టు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, కంట్రోల్ రూమ్ నంబర్ 8712685257కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

# లవ్ ఫెయిల్యూర్ నేరం కాదు.. మాట తప్పడమే: హైకోర్టు కీలక తీర్పు

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**




ప్రేమలో విఫలమవడం నేరం కాదని, పెళ్లి చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఒక్కటే క్రిమినల్ మోసంగా పరిగణించలేమని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మోసం చేయాలనే ఉద్దేశం ముందుగానే ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పుడే దాన్ని నేరంగా పరిగణించవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన కె. సంతోష్‌పై ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఐదేళ్ల పాటు ప్రేమించి, చివరికి మాట తప్పాడని ఆరోపిస్తూ చీటింగ్ కేసు నమోదు చేయించారు. ఈ కేసును కొట్టివేయాలని సంతోష్ హైకోర్టును ఆశ్రయించాడు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్. తుకారాంజీ ఏకసభ్య ధర్మాసనం ఇరువర్గాల వాదనలు విన్నది. పిటిషనర్ తరఫు న్యాయవాది, ఇది వ్యక్తిగత సంబంధాల్లో విభేదాలే తప్ప క్రిమినల్ మోసం కాదని వాదించారు. అయితే ప్రతివాది తరఫు న్యాయవాది, యువతి అంగీకారం బెదిరింపుల వల్లే వచ్చిందని, తరువాత కూడా వివాహం విషయంలో మోసం జరిగిందని కోర్టుకు వివరించారు.ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను హైకోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా హృదయరంజన్ ప్రసాద్ వర్మ,బిహార్ మరియు ప్రమోద్ సూర్యభాన్ పవార్,మహారాష్ట్ర కేసుల్లో వెల్లడించిన సూత్రాలను ఉటంకించింది. న్యాయమూర్తి తన తీర్పులో, “వాగ్దానం ఇచ్చిన సమయంలో మోసం చేయాలనే ఉద్దేశం లేకపోతే, తరువాత మాట తప్పడం ఒక్కటే క్రిమినల్ నేరంగా పరిగణించలేం. ఈ కేసులో ఐదేళ్లపాటు ప్రేమ సంబంధం కొనసాగిన నేపథ్యంలో ప్రారంభంలోనే మోసపూరిత ఉద్దేశం ఉన్నట్లు తగిన ఆధారాలు లేవు” అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఇలాంటి కేసులను కొనసాగించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని వ్యాఖ్యానించిన న్యాయస్థానం, తన విచక్షణాధికారాన్ని వినియోగించి యువకుడిపై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ లో విఫలం..

**రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర విమర్శలు**

**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 04**



వరంగల్ నగరంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పనితీరు “కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టుంది” అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.చట్టసభపై ప్రజలకు విశ్వాసం తగ్గిపోయిందని పేర్కొన్న ఆయన, భూకామాంధులు ప్రభుత్వంతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న నిధులను ఇతర రాష్ట్రాలకు తరలించే ఆలోచనల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు.“హైడ్రా” పేరుతో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని ఆరోపించిన ఈటెల రాజేందర్, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## కన్నతండ్రే కాలయముడు!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:ఏప్రిల్ 04**



కరీంనగర్ జిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకుంది, కసాయి తండ్రి కన్న బిడ్డలను బావిలోకి తోసేసి చంపేశాడు ఈ విషాద ఘటన కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్లో చోటు చేసుకుంది, కన్నబిడ్డలకు రక్షణగా ఉండాల్సిన తండ్రే కాలయముడయ్యాడు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ గ్రామంలో శుక్రవారం సా యంత్రం చోటుచేసుకున్న ఈ అమానవీయ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతి ని కలిగించింది. ఆడపిల్లలు పుట్టారని గొడవల నేపథ్యంలో ఇద్దరు కవల ఆడపిల్లలను తండ్రి ముందుగా గడ్డి మందు తాగించి బావిలోకి తోసేసి చంపడం కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. జూబ్లీనగర్‌కు చెందిన కచ్చు శ్రీశైలంకు ఆరేళ్ల క్రితం మానకొండూరు మండలం లక్ష్మీపూర్‌కు చెందిన మౌనికతో వివాహమైంది. వీరికి గీతాంశీ, గీతాన్విక (4) అనే ఇద్దరు కవలు జన్మించారు. అయితే, కొంతకాలంగా ఆడపిల్లలు పుట్టారనే కారణంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం శ్రీశైలం తన ఇద్దరు కుమార్తెలను వెంటబెట్టుకొని పొలానికి వెళ్లాడు. పొలానికి తీసుకువెళ్లిన పిల్లలను శ్రీశైలం కావాలనే బావిలోకి తోసేసి చంపినట్టు కుటుం బ సభ్యులు ఆరోపిస్తున్నా రు. బావిలో గాలించగా గీతాంశీ మృతదేహం నీటిపై తేలింది. కాగా, మరో కుమార్తె గీతాన్విక ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు బావిలో, పరి సర ప్రాంతాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సంఘటనా స్థలా న్ని ఏసీపీ విజయ్‌కుమార్ సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు శ్రీశైలంను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు.

## ఓవరాల్ ఛాంపియన్లుగా తెలంగాణ పోలీస్!

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 04**



జాతీయ స్థాయిలో రాష్ట్ర పోలీసులు మరోసారి సత్తా చాటారు. వరుసగా మూడో సారి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని కైవసం కైవసం చేసుకుని హ్యాట్రిక్ సాధించారు. తెలంగాణ పోలీసులు..2024లో ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ, 2025లో ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన పోటీల్లో తెలంగాణ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. 2026కు సంబంధించి మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా తెలంగాణ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. ఓవరాల్ చాంపియన్ ట్రోఫీతో పాటు... యాంటీ-సాబోటేజ్ చెక్, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగాల్లో విజే తగా నిలిచింది. శాస్త్రీయ దర్యాప్తు సహాయాలు, పోలీస్ ఫోటోగ్రఫీ విభాగా ల్లో రన్నరప్ సాధించింది. వరుస విజయాలతో తెలం గాణ పోలీసులు జాతీయ స్థాయిలో మరోసారి తమ ప్రతిభ చాటడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఇందుకు సంబంధించి డీజీపీ శివధర్ రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ చారు సిన్హాను ప్రశంసించారు.

## ఇబ్రహీంపట్నం- క్యాతనపల్లి, మున్సిపాలిటీలు బిఆర్ఎస్ కైవసం!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**



రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీం పట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీ ల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల ప్రక్రియకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గతంలో కోర్టు కేసుల కారణంగా ఈ ఎన్ని కలు వాయిదా పడుతూ వచ్చాయి. హైకోర్టు జోక్యంతో ఎన్నికల సంఘం ఎట్టకేలకు శనివారం ముహూర్తం ఖరారు చేసింది.తెలంగాణలో రెండుచోట్ల బీఆర్ఎస్ స్పష్టమైన ఆధి క్యం సాధించింది,రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకుగాను చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికకు అవసరమైన 15 మంది కౌన్సిలర్లను బీఆర్ఎస్ గెల్చుకున్నది. మున్సిపల్ చైర్మన్ గా సుదర్శన్ రెడ్డి, ఎన్నిక కాగా..బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల కు వైస్ ఛైర్మన్ పదవి వరించింది మంచిర్యాల జిల్లా క్యాతన పల్లి మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగిరింది, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గోడిసెల సంధ్యా రాణి, ఎన్నికయ్యారు. ఇక్కడ బిఆర్ఎస్ సీపీఐ పొత్తు పెట్టుకోగా, కాంగ్రెస్ పార్టీ కి చెక్ పెట్టింది.

## ప్రభుత్వం పై మంత్రి సీతక్కపై బూరుదా జల్లుడు మానుకోవాలి

**బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ**

**గుమ్మడి సోమయ్య రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్**

**మంగపేట ఏప్రిల్, 04: మన దునియా న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు విలేకర్లతో తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతు ప్రమాధాన్ని పాలకులకు అంతగట్టే బుద్ధిని మార్చుకోవాలి ప్రమాదం జరుగుతే ప్రభుత్వం చేసింది అనే విదంగా ప్రచారం చేసే మాటలు మానుకోవాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం ప్రభుత్వం పై మంత్రి సీతక్క పైన బురద జల్లాలి అనే పద్ధతి మార్చుకోవాలి గతం లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేదు శవ రాజకీయాలు చేస్తున్నారు యాదృచికంగా ఇన్సిడెంట్ జరుగుతే వారి స్వభావాల కోసం చిల్లర రాజకీయాలు చేయడం సరికాదు ప్రమాదని గురై అంగవైకల్యంతో తల్లాడుతున్న చిన్నారిని చూసి కంటతడి పెట్టే వాల్చింది పోయి సోషల్ మీడియాలో మెసేజ్లు పెట్టి కృత్రిమ ఆనందం పొందుతున్నారు ఇదేనేమో టిఆర్ఎస్ బరితెగించే రాజకీయం

# క్యాతనపల్లి ఎన్నిక సజావుగా జరిగేలా చూడండి: బాల్క సుమన్

**మన దునియా,కరీంనగర్:ఏప్రిల్ 04**



క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఈరోజు జరగనుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికార దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. క్యాతనపల్లిలో తమ మీద రాళ్ల దాడి చేశారని మండిపడ్డారు. మంత్రి వివేక్ చెక్ బుక్ తీసుకెళ్లి తమ నేతలను కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 'నన్ను జైలుకు పంపారు.. క్యాతనపల్లిని రావణ కాష్టం చేశారు' అంటూ ఫైర్ అయ్యారు. కౌన్సిలర్లకు మూడు కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారన్నారు. 51 రోజులుగా ఊరికి దూరంగా, పండగలకు దూరంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని విమర్శించారు. క్యాతనపల్లిలో వందల మంది పోలీసులు మోహరించారన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా జరిగేలా చూడాలని బాల్క సుమన్ కోరారు.

**నేడు బీఆర్ఎస్ డే: గంగుల కమలాకర్**

ప్రజాస్వామ్యాన్ని క్యాతనపల్లి కౌన్సిలర్లు కాపాడారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంత్రి వివేక్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని.. ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు. పోలీసులను పెట్టి అడ్డుకుంటే సహించమని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా వివేక్ చూడాలన్నారు. ఈరోజు బీఆర్ఎస్ డే అని.. మూడు మున్సిపాలిటీలను గెలుచుకుంటామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు.

**ఎన్నికపై ఉత్కంఠ...**

క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్, సీపీఐ కూటమి – కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. గత అనుభవాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. దాదాపు 650 మంది పోలీసులతో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎన్ఎస్ 163యాక్ట్ అమలులో ఉండనుంది. మున్సిపల్ కార్యాలయం వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు..

# తమిళనాడు ఎన్నికలు... మైలాపూర్ నుంచి బరిలోకి తమిళిసై సౌందరరాజన్

**మన దునియా,తమిళనాడు: ఏప్రిల్ 04**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల కోసం 27 మందితో కూడిన తొలి జాబితాను శుక్రవారం ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌కు చోటు దక్కగా, పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చెన్నైలోని కీలకమైన మైలాపూర్ నియోజకవర్గం నుంచి తమిళి సై పోటీ చేయనున్నారు.పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ఎన్నికల్లో పోటీ చేయడం లేదని బీజేపీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పార్టీ అధిష్టానం తీసుకుందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తెలిపారు. ఒకే నియోజకవర్గానికి పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయాలనే ఉద్దేశంతో అన్నామలై ఉన్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయనని, పార్టీ కార్యకర్తగా అందరి గెలుపు కోసం పనిచేస్తానని అన్నామలై సైతం గతంలోనే ప్రకటించారు.ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో భాగంగా బీజేపీ 27 స్థానాల్లో పోటీ చేస్తోంది. తాజా జాబితాలో కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్‌కు అవనాశి (ఎస్సీ) స్థానాన్ని, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్‌కు కోయంబత్తూర్ నార్త్ స్థానాన్ని కేటాయించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సత్తూరు నుంచి, ఇటీవలే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఎస్. విజయధరణి విలవన్‌కోడ్ నుంచి బరిలో దిగుతున్నారు. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# పబ్‌లో ఎంజాయ్.. ఫామ్‌హౌస్‌లో పార్టీలు

**మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసులో మరిన్ని కొత్త విషయాలు**

**విందుల్లో కాల్‌గర్ల్స్ కూడా ఉన్నట్లు అనుమానం**

**నిందితులకు ముగిసిన పోలీస్ కస్టడీ**

**కాల్పుల కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గత నెల 14న డ్రగ్స్ పార్టీ చేసుకొంటూ ఫామ్‌హౌస్‌లో...**

**మన దునియా,మెయినాబాద్: ఏప్రిల్ 04**



మెయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్, కాల్పుల కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గత నెల 14న డ్రగ్స్ పార్టీ చేసుకొంటూ ఫామ్‌హౌస్‌లో పట్టుబడ్డ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు మిగతా నిందితులంతా అంతకు ముందు రోజు కూడా అక్కడ పార్టీ చేసుకున్నట్లు తేలింది. గత నెల 13న హైదరాబాద్‌లోని ఒక పబ్‌లో ఎంజాయ్ చేసి తిరిగి ఫామ్‌హౌస్‌కు వచ్చి పార్టీ చేసుకున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీ నుంచి వచ్చిన నమిత్ శర్మను రోహిత్‌రెడ్డి నగరంలోని ఓ హోటల్‌కు తీసుకు వెళ్లారు. అక్కడి నుంచి పబ్‌కు వెళ్లారు. పబ్‌లో ఇద్దరు రాజకీయ నేతలు వీరితో కలిసి విందు చేసుకున్నట్లు గుర్తించారు. అక్కడి నుంచి వారంతా మెయినాబాద్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. వారిలో ఒకరు తన వెంట ఇద్దరు అమ్మాయిలను తీసుకెళ్లినట్లు తెలిసింది. పార్టీ తర్వాత రోహిత్‌రెడ్డి, అతని సోదరుడు ఫామ్‌హౌస్‌లోనే ఉండిపోగా.. మిగతా వారు వెళ్లిపోయి మరుసటి రోజు తిరిగి ఇక్కడికే పార్టీ కోసం వచ్చారు. ఈ ఫామ్‌హౌస్‌లో 2024 నుంచి 8 సార్లు పార్టీలు జరిగినట్లు గుర్తించారు. ఇదిలా ఉంటే ఈ కేసులో మొత్తం 11 మంది పట్టుబడగా, విచారణలో మరో 15 మంది పేర్లు బయటకు వచ్చాయి. కాగా, ప్రధాన నిందితులైన రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి, నమిత్‌శర్మలను సిట్ అధికారులు శుక్రవారం కూడా విచారించారు. రోహిత్‌రెడ్డికి దుబాయ్, జాంబియా, బ్రిటన్‌లో వ్యాపారాలు ఉన్నట్లు గుర్తించారు. గత 5 నెలల్లో ఆయన పదిసార్లు దుబాయ్ వెళ్లినట్లు తేలింది. ఆయనకు డ్రగ్స్ మాఫియా ఇక్కడే పరిచయమైనట్లు సమాచారం. కాగా, రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మలకు శుక్రవారం పోలీస్ కస్టడీ ముగిసింది. దీంతో మంగళవారం వారిని కోర్టులలో హాజరుపర్చనున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । ఆదివారం । 5 । 2026



# ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల వాయిదాపై కలెక్టర్‌కు వినతి..

ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్: 04.

ఈరోజు ఖానాపూర్ మున్సిపాలిటీలో నిర్వహించాల్సిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలను అధికార దుర్వినియోగంతో ప్రకటించకుండా ఉద్దేశపూర్వకంగా వాయిదా వేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండిస్తూ, దీనికి కారణమైన ఎమ్మెల్యే మరియు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నిర్మల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ, కావాలని ఎన్నికలను వాయిదా వేసి ప్రజాస్వామ్య ప్రక్రియను అడ్డుకోవడం దురుద్దేశపూర్వక చర్యగా పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్న అధికారులపై, అలాగే దీనికి కారణమైన ప్రజాప్రతినిధులపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రేపు ఖానాపూర్ మున్సిపాలిటీలో జరగబోయే చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలను ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు, అధికార దుర్వినియోగాలకు తావులేకు ా పారదర్శకంగా మరియు శాంతియుత వాతావరణంలో




నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ వినతి పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ , బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ , బీఆర్ఎస్ మరియు బీజేపీ కౌన్సిలర్లు ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్..!!

మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 04

గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు...!! అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దెఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

అడ్రస్ అవసరం లేదు

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

తక్కువ ధరకే..!!

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్




చేసింది. పెట్రెల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

# గ్రామ గ్రామాల్లో ప్రజలకు అండగా భూక్య జంపన్న సేవలు

### రామచంద్రపురంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

మల్లంపల్లి ఏప్రిల్ 04: మన దునియా న్యూస్

ములుగు జిల్లా మాలంపల్లి మండలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని సేవలందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. మల్లంపల్లి మండలంతో పాటు ములుగు జిల్లా కేంద్రం మారుమూల గ్రామాల్లోనూ ఆయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిరంతరం. కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శారదా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ములుగు వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ ప్రశాంత్ నేతృత్వంలోని వైద్య బృందం పాల్గొని ప్రజలకు సేవలందించింది. డాక్టర్ రవళి, తిరుపతి రావు నవీన్ (ఫార్మాసిస్ట్), ఎండీ సలీం చందన,(నర్స్), మల్లారెడ్డి తదితరులు శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించారు. బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయిల వంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ



శిబిరాన్ని వినియోగించుకున్నారు. వైద్య సేవలు గ్రామానికి చేరడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ భూక్య జంపన్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, గ్రామాల్లో ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం తనకు ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు.ప్రజల మధ్యే ఉండి, వారి అవసరాలను గుర్తించి సేవలందిస్తున్న నాయకుడిగా భూక్య జంపన్న ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీర రాజేష్, సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజమౌళి యల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జయంతులను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

### అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్

మన దునియా,వరంగల్,నర్సంపేట:ఏప్రిల్ 04



ఏప్రిల్ నెల అంటేనే గుర్తుకు వచ్చేది ఏప్రిల్ ఫుల్ కాదు ఏప్రిల్ నెల మహనీయుల జన్మించిన మాసము ఈ సందర్భంగా ఈరోజు నర్సంపేట పట్టణంలోని అంతర్జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం ఉంటే నే చరిత్రలో గొప్ప నెల అంటూ భారతదేశంలో మొదటి ఉప ప్రధాని గొప్ప పరిపాలన దక్షుడు హక్కుల కోసం బిక్షమెత్తకండి పోరాడి హక్కులను సాధించండి అని తెలియజేసిన అగ్రవర్ణ ఆగడాలను దిక్కరించి భారత అధికార సౌర్వభవమును నిమ్మ జాతుల వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పోరాటం చేసి బేబీ మినిస్టర్ గా అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయ్ 27 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా ప్రజా సేవ చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన 119వ జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 5న భారతదేశ సామాజిక తొలి విప్లవకారుడు సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినం జయంతి ఏప్రిల్ 11న భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి ప్రజ్ఞాశాలి జ్ఞాన సూర్యుడు పనికిరాని మూఢనమ్మకాలను నడ్డి విరిచి ప్రతి ఒక్కరికి ఒక ఓటు హక్కును కల్పించిన ప్రపంచాన్ని ధిక్కరించి నిలిచిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న ఇంతమందికి జన్మనిచ్చిన ఇంత గొప్ప మహత్తరమైన మాసము ఏప్రిల్ మనము మహనీయుల పండుగ నేల అని అంటాము ఇలాంటి గొప్ప గొప్ప మహనీయుల పండుగను రాష్ట్రంలో మరియు ప్రతి జిల్లాలలో ప్రతి నియోజకవర్గాలలో ప్రతి మండలాలలో గ్రామ గ్రామం న మహనీయుల పండుగ దినములు ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు

# కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

### ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకురాలు కొమరం ధనలక్ష్మి

మంగపేట ఏప్రిల్ 04: మన దునియా న్యూస్



తాడ్వాయి మండలం మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ములుగు జిల్లా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మండిపడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మానవత్వం లేని రాజకీయం మేడారం జాతరలో పనుల లోపం కారణంగా ఒక పసివాడి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడితే, పుట్టెడు దుఃఖంలో ఉన్న పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు గారు పరామర్శించారని ఆమె తెలిపారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తే, దానిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల మనిషి లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు గారు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్ లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనలు, ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణ చూసి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయం ఆ పార్టీ నాయకుల్లో మొదలైందని ధనలక్ష్మి ఎద్దేవా చేశారు.అభివృద్ధి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు.

# బర్తపురం నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు

తాడ్వాయి ఏప్రిల్ 04: మన దునియా న్యూస్



తాడ్వాయి మండలానికి చెందిన భర్తపురం నరేష్ తండ్రిగారు బర్తపురం కొమురయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి భర్తపురం కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పార్టీ తాటి కృష్ణ భర్తపురం నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని కల్పించి భర్తపురం కొమరయ్య ఆత్మ శాంతించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ తాడ్వాయి మాజీ జెడ్పిటిసి పులుసం సరోజన పురుషోత్తం తాడ్వాయి సర్పంచ్ కొట్టెం ప్రవళిక గున్ను చిట్టి మల్ల సమ్మయ్య ఆలేటి ఇంద్రారెడ్డి యలవర్తి శ్రీనివాసరావు డాక్టర్ సాంబయ్య రాధ పటేల్ వనజ తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# తెలంగాణ ఇంటి పెద్దపై దాడి ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు!

**అధికారం అండతో అరాచకాలు చేస్తే ప్రజలు క్షమించరు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ఏటూరునాగారం ఏప్రిల్ 04: మన దునియా న్యూస్**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు జరిపిన దాడిని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం అండతో అరాచకాలకు పాల్పడటం కాంగ్రెస్ నైజమని ఆయన మండిపడ్డారు.రాజకీయ పతనం అభివృద్ధిని చూపించి ప్రజల మనసు గెలవాల్సింది పోయి, భౌతిక దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని లక్ష్మణ్ బాబు విమర్శించారు.ఆయనే ఒక చరిత్ర: కేసీఆర్ గారు అంటే ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టిన ధీశాలి ఆయన. అలాంటి ఉద్యమ నేత కార్యాలయంపై రాళ్లు వేసి భయపెట్టాలనుకోవడం మీ అవివేకమే అవుతుంది. దాడులు చేసే కొద్దీ బిఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాడుతుందే తప్ప వెనక్కి తగ్గదు.ప్రజల పక్షాన పోరాటం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మరల్చడానికే ఇలాంటి దాడులకు తెరలేపుతోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా రైతుల కోసం, సామాన్యుల కోసం బిఆర్ఎస్ గొంతుక వినిపిస్తూనే ఉంటుంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం. ఈ రోజు మీరు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు మీ దాడులకు రెట్టింపు స్థాయిలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తక్షణమే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను కాంగ్రెస్ నాయకత్వం ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో గట్టిగా సమాధానం చెబుతాయని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

# రాష్ట్రంలో భూతగాదాలకు ఇక చెక్.. సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్..!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**

రాష్ట్రంలో భూ పరిపాలనను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా సర్కార్ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇకపై సర్వే నంబర్ల వారీగా డిజిటల్ సర్వే పూర్తి కాకుండా రిజిస్ట్రేషన్లు నిర్వహించకూడదని భావిస్తోంది. దీనికోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను సమన్వయం చేస్తూ భూ భారతిలో ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూమికి సంబంధించిన దస్తావేజులు ఉంటే ప్రాసెస్ పూర్తవుతుంది. కానీ, క్షేత్రస్థాయిలో ఆ భూమి ఉందా? సరిహద్దులు సక్రమంగా ఉన్నాయా? అనేది రిజిస్ట్రేషన్ అధికారుల పరిధిలోకి రాదు.

అధికారులకు సవాల్‌గా..

దీని వలన ఒకే సర్వే నంబర్‌పై డబుల్ రిజిస్ట్రేషన్లు జరగడంతో వివాదాలు మొదలవుతున్నాయి. అంతేగాక ప్రభుత్వ, ప్రైవేటు భూముల మధ్య స్పష్టత లేకపోవడం, వాటిని గుర్తించేందుకు అధికారులకు సవాల్ గా మారుతున్నది. ఇరు పార్టీల మధ్య రిజిస్ట్రేషన్ల ప్రాసెస్ ముగిసిపోయిన తర్వాత వివాదాలు మొదలు అవుతున్నాయి. అధికారుల రికార్డుల ప్రకారం ప్రస్తుతం సుమారు 70 శాతం కంటే ఎక్కువ కేసులు భూ వివాదాలతోనే కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నట్లు చెప్తున్నారు. దీంతోనే ఈ కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

కొత్త విధానంతో ఇలా..?

కొత్త విధానంలో సర్వే , రిజిస్ట్రేషన్ ప్రక్రియలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి.ఎవరైనా భూమిని అమ్మాలనుకున్నప్పుడు, ముందుగా సర్వే కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత డిజిటల్ కో ఆర్డినేట్స్ ఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీ ద్వారా భూమి అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తిస్తారు. నిర్వేశిత సర్వేయర్లు సర్వేను మానిటరింగ్ తోపాటు డిజిటల్ రికార్డ్స్ లో నమోదు చేస్తారు. ఆ తర్వాత సరిహద్దులు ఖరారైన వెంటనే ఆ వివరాలు ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో అప్‌డేట్ అవుతాయి. పోర్టల్‌లో సర్వే డేటా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయవిక్రయాలు జరుగుతాయి. ఈ విధానంతో రిజిస్ట్రేషన్ శాఖలో గణనీయమైన మార్పులు కనిపించనున్నాయి. భూ వివాదాల కొత్త కేసులు 80 శాతం నుంచి 90 శాతం తగ్గే ఛాన్స్ ఉన్నది. డబుల్ రిజిస్ట్రేషన్లు 100 శాతం తగ్గుతాయి. కోర్టుల్లోని పెండింగ్ కేసులు కూడా క్రమంగా క్లియర్ అవుతాయని ఆఫీసర్లు తెలిపారు.

టైటిల్ గ్యారంటీ..

భూ పరిపాలన నిపుణుల విశ్లేషణ ప్రకారం కేవలం కాగితాల మీద రిజిస్ట్రేషన్ కాకుండా, క్షేత్రస్థాయి కొలతలతో రిజిస్ట్రేషన్‌ను లింక్ చేయడం వల్ల 'టైటిల్ గ్యారెంటీ' లభిస్తుంది. దీని వల సామాన్య రైతులకు, రియల్ ఎస్టేట్ రంగానికి మరింత భరోసా లభిస్తుందని ఎక్స్ పర్ట్స్ వివరిస్తున్నారు. మరోక వైపు సర్వే చేసిన భూమికి ఆధార్ లాంటి యూనిక్ నంబరును కేటాయించడం వలన, భూమాఫియాకు అడ్డుకట్ట పడటమే కాకుండా, రాష్ట్ర ఖజానాకు కూడా పారదర్శకమైన ఆదాయం సమకూరుతుందని వివరించారు. భూ భారతి ద్వారా రాబోతున్న ఈ మార్పులు సామాన్యుల భూమికి రక్షణ కవచంగా నిలుస్తుందని అధికారులు చెప్తున్నారు.




# కాజీపేట డివిజన్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ఆంధ్ర అధికారులు

**కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేయాలి**
**కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
**చిరు వ్యాపారులకు సముదాయాలు కట్టించాలని డిమాండ్..**
**బి.ఆర్.ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**

**మన దునియా,కాజీపేట:ఏప్రిల్ 04**

కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేయాలని, పోరాడి సాధించినటువంటి కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,చిరు వ్యాపారులకు సముదాయాలు కట్టించాలని బి. ఆర్.ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.కాజీపేట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక అంశాల పైన రైల్వే జీఎంను మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్, కాజీపేట స్థానిక నాయకులతో కలిసి మార్చి 9వ తేదీన వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వినతి పత్రానికి బదులుగా చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఈ సమస్యలలో కొన్నింటి పై వివరణను లికిత పూర్వకంగా సమాధానం ఇచ్చారని, రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ( ఆర్ ఎం యు ) ను ఆర్ వి ఎన్ ఎల్ కు అప్పగించడం జరిగిందని తెలిపారు అన్నారు.అందులో 75 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు పూర్తికావడానికి మూడు నుండి నాలుగు నెలల సమయం పడుతుందని అధికారులు తెలిపారని,రైల్వే బోర్డు ఈ కోచ్ ఫ్యాక్టరీని చెన్నై లోని కోచ్ ఫ్యాక్టరీ తో కలిపి ఒక డి.పి.ఆర్ తయారు చేయమని వారిని కోరడం జరిగిందన్నారు. డి.పి.ఆర్ వచ్చిన తర్వాత ఒక సంవత్సర కాలం పాటు కోచ్ ఫ్యాక్టరీలోని అంశాలన్నీ పూర్తి అవుతాయని చీఫ్ మెకానికల్ ఇంజనీర్ తెలిపారని అన్నారు.అయితే మొదటి నుండి కాజీపేట జంక్షన్, కోచ్ ఫ్యాక్టరీ,కాజీపేట అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామని,తెలంగాణ కోసం బి ఆర్ ఎస్ పార్టీ 14 ఏళ్లపాటు ఏ విధంగానైతే ఉద్యమాలు చేసిందో, కాజీపేట జంక్షన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట అభివృద్ధి కోసం కూడా గత 50 ఏళ్ల నుంచి ఉద్యమం చేస్తున్నామని అన్నారు.గులాబీ సైనికులు ఎడతెరిపి లేకుండా ఉద్యమాలు చేస్తున్నారని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.కోచ్ ఫ్యాక్టరీ ఇక్కడ ఏర్పడుతుందని ప్రకటన చేసి,పంజాబ్ కు తరలిస్తే బిఆర్ఎస్ పార్టీ మరొక్కసారి ఉద్యమం చేసిందని, ఏపీ రీ ఆర్గనైజేషన్ కమిటీలో సైతం కెసిఆర్ ముందు చూపుతో ఈ కోచ్ ఫ్యాక్టరీ ని పొందుపరిచిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాజీపేట రైల్వే డివిజన్ అభివృద్ధి, రైల్వే జంక్షన్ ఇప్పటిది కాదని నిజాం కాలం లోనే ఉందని అన్నారు.స్థానిక సమస్యల పైన, రైల్వే డివిజన్ అభివృద్ధి పైన అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ఎప్పుడు ప్రజల పక్షాన్నే కొట్లాడుతామని అన్నారు.ఇంకా అనేక పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నామని అన్నారు.ఇప్పటికీ రైల్వే అధికారులలో ఆంధ్ర పెత్తనం నడుస్తుందని,ఆంధ్ర అధికారుల కనుసన్నాళ్లలో అభివృద్ధికి ఆటంకం కలగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇటీవల కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కేటీఆర్ కలిసినప్పుడు కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేయాలని తెలిపారని,దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.కానీ రైల్వే జీఎం నిన్న మొన్న మాట్లాడుతూ డివిజన్ అనే ప్రస్తావనే లేదని తెలపడం బాధాకరమన్నారు.కాజీపేట జంక్షన్ ను కాజీపేట డివిజన్ స్థాయిగా ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని అన్నారు. రైల్వే పరిధిలో 1500 నుండి 2000 కిలోమీటర్ల ట్రాక్ కు ఒక డివిజన్ ఏర్పాటు చేయాలని, కానీ సికింద్రాబాద్ చూస్తే 3,100 కిలోమీటర్లు ఉందన్నారు.ఇంత ఎక్కువ గా ట్రాక్ ఉన్నటువంటి సందర్భంలో అధికారులు గానీ, కార్మికులు గానీ ఎంతో మానసిక, శారీరక ఒత్తిడితో పని చేస్తున్నారని, వైజాగ్ లో సౌత్ కోస్టల్ లో ఒక డివిజన్ చేసినప్పుడు,తెలంగాణలో కాజీపేట ను డివిజన్ చేయడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు.దేశానికే కాజీపేట గుండెకాయ లాంటిదని, సెంట్రల్ రైల్వేలో కాజీపేట జంక్షన్ నుండే అధిక రాబడి వస్తుందని తెలిపారు.చారిత్రాత్మక నేపథ్యం ఉన్నటువంటి కాజీపేట జంక్షన్ ను డివిజన్ స్తాయి చేయాలని,అప్పటివరకు దశలవారీగా పోరాటం చేస్తామని అన్నారు.స్థానికంగా ఇల్లు కోల్పోయిన, భూములు కోల్పోయినటువంటి వారికి కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్కువ ట్రాక్ రికార్డు ఉన్నటువంటి వాటిని డివిజన్ చేస్తున్నారని ఇంత ఎక్కువ ట్రాక్ ఉన్నటువంటి కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేస్తే తప్పే లేదన్నారు.ఈ సందర్భంగా తక్కువ ట్రాక్ ఉన్నటువంటి డివిజన్ల విషయాన్ని గుర్తు చేశారు.నిరుద్యోగులతోని,భూములు కోల్పోయినటువంటి నిర్వాసితులతోని, స్థానికులతోని చర్చించిన తర్వాత పెద్ద ఎత్తున రైల్వే జీఎం ఎదుట ధర్నా నిర్వహిస్తామని, అక్కడ కూడా స్పందించకపోతే ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచినటువంటి కాంగ్రెస్, బిజెపి ఎంపీల నివాసాల వద్ద నిరసన తెలుపుతామన్నారు.ఈ గెజిట్లో పై అంశాలన్నీ కూడా పొందుపరచకుండా ఉంటే ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీని వర్చువల్ గా ప్రారంభిస్తామని ప్రధానమంత్రి తెలపడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేయకున్న,కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు ఇయ్యకున్న ప్రధానమంత్రి ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని తెలిపారు. ప్రజల ఓట్లతో గెలిచి, వారి మనోభావాలకు అనుకూలంగా వ్యవహరించని కాంగ్రెస్,బిజెపి ఎంపీల ఇళ్లను గేరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేణు, బి ఆర్ ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సట్టా బజార్ జోస్యం: 3 రాష్ట్రాల్లో గెలిచేది వీరే! షాకింగ్ నంబర్స్

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 04**

ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగుతున్న వేళ, రాజకీయ క్షేత్రంలో ఉత్కంఠ పరాకాష్టకు చేరుకుంది. అభ్యర్థుల గెలుపోటములపై సర్వే సంస్థల అంచనాలు ఒకవైపు ఉంటే, దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన 'సట్టా బజార్' అంచనాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో ఏ పార్టీ పీఠం దక్కించుకోబోతుందనే అంశంపై సట్టా బజార్ వెలువరించిన తాజా ప్రిడిక్షన్స్ చర్చనీయాంశంగా మారింది.

**అస్సాం: కమల వికాసం వైపే మొగ్గు?**


అస్సాం రాజకీయ ముఖచిత్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోబోతున్నట్లు సట్టా బజార్ అంచనా వేస్తోంది. మొత్తం స్థానాల్లో 94-96 స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉందని, అంటే భారీ మెజారిటీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని ఈ లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కేవలం 25-27 స్థానాలకే పరిమితం కావచ్చునని తెలుస్తోంది. అభివృద్ధి నినాదం, స్థానిక సమీకరణాలు ఎన్డీయేకు ప్లస్ పాయింట్లుగా మారే అవకాశం ఉంది.

**పశ్చిమ బెంగాల్: దీదీ వర్సెస్ మోదీ.. హోరాహోరీ పోరు!**

దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తున్న పశ్చిమ బెంగాల్ సమరంలో తృణమూల్ కాంగ్రెస్ హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకుపోతున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. సట్టా బజార్ ప్రకారం, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 171-174 స్థానాలతో మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటవచ్చు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీ గట్టి పోటీనిస్తూ 116-119 స్థానాల్లో జెండా ఎగురవేసే ఛాన్స్ ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ తన బలాన్ని గణనీయంగా పెంచుకుంటున్నప్పటికీ, పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన బలం టీఎంసీకే ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రం కేరళలో ఎప్పుడూ ఉండే 'ప్రత్యామ్నాయ పాలన' సంప్రదాయం ఈసారి కూడా కొనసాగేలా కనిపిస్తోంది. సట్టా బజార్ అంచనాల ప్రకారం.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ స్వల్ప ఆధిక్యంతో 72-74 స్థానాలను దక్కించుకుని అధికారం వైపు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత అధికార కూటమి ఎల్డీఎఫ్ 64-66 స్థానాలతో గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ, రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం సవాలుగా మారేలా ఉంది. రెండు కూటముల మధ్య కేవలం 8 నుంచి 10 స్థానాల తేడా మాత్రమే ఉండటం గమనార్హం.

**బెంగాల్ టైగర్ ఎవరో తేల్చేసిన సర్వేలు.. దీదీ మళ్లీ సీఎం అవుతారా? సట్టా బజార్ లెక్కలు నిజమవుతాయా?..**

సాధారణంగా సట్టా బజార్ అంచనాలు క్షేత్రస్థాయిలో ఉన్న సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తాయి. అయితే, ఇవి అధికారికమైనవి కావు. అస్సాంలో ఏకపక్షంగా ఉన్న అంచనాలు, బెంగాల్ మరియు కేరళలో మాత్రం 'నెయిల్ బైటింగ్' ఫినిషింగ్‌ను సూచిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల నాటికి ఓటర్ల నాడి మారే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం మాత్రం అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు పతాక స్థాయికి చేరిందని స్పష్టమవుతోంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । ఆదివారం । 5 । 2026



# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్.. అనర్హుల ఏరివేత మొదలైంది!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 04**

తెలంగాణ: రాష్ట్రంలో ఆదాయ పన్ను చెల్లించేవారి ఆహార భద్రత కార్డులను తొలగించేందుకు కేంద్రం సిద్ధమైంది. లబ్ధిదారుల ఆధార్, పాన్కార్డు వివరాలను ఆదాయ పన్నుశాఖ ద్వారా సేకరించి, వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించి కార్డులను కట్ చేయనుంది.ఖరీదైన వాహనాలు కలిగివున్న వారి రేషన్ కూడాబంద్కానుంది. 83,545 మంది మరణించిన వారికి రేషన్పంపిణీ జరుగుతుండగా.. నిబంధనలకు విరుద్ధంగా రూ.135 కోట్లు ఖర్చు అవుతోంది. పీఎం కిసాన్డేటా ఆధారంగా 52,339 మంది ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్టు తేలింది. 5866 మందికి 15 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉండగా రైతు భరోసా ద్వారా ఏటా వీరికి 1.50 లక్షల ఆదాయం మించింది. రాష్ట్రంలో రేషన్కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకోగా అందులో ఆహార భద్రత కార్డుల కింద కేంద్రం 99.36 లక్షల కార్డులు మంజూరు చేసి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఏటా లక్షల రూపాయలు ఐటీ చెల్లిస్తూ తాము పేదలమని చాలామంది నెలవారీగా ఉచిత బియ్యం తీసుకుంటున్నారనే గత రెండేళ్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి.

**పేదల ముసుగులో..**

రేషన్కార్డు పొందేందుకు ఏడాదికి పట్టణాల్లో రూ.2 లక్షల ఆదాయం, గ్రామాల్లో రూ.1.50 లక్షల ఆదాయంలోపు ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ అందుకు విరుద్ధంగా నెలకు లక్ష రూపాయలు ఆదాయం వచ్చే కుటుంబాలు కూడా నిరుపేదల కింద రేషన్కార్డులు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వీరంతా రేషన్బియ్యం తినకుండా బ్లాక్మార్కెట్లో అమ్ముకుంటున్నట్టు బయటపడింది. ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చిన పీడీఎస్రైస్నుదర్జాగా పక్కదారి పట్టిస్తున్నారు. ధనవంతులు ప్రభుత్వ రూల్స్పాటించకుండా పేద కుటుంబాల ముసుగులో నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, రుణాలను కాజేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రేషన్ మాఫియా..**

తెలంగాణలో రేషన్కార్డు కలిగివున్న దాదాపు 8 లక్షలకుపైగా కుటుంబాలకు ఏటా రూ.25 లక్షల ఆదాయం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిపై స్థానికంగా ఉండే విపక్ష పార్టీల నేతలు ఫిర్యాదులు




చేశారు. వీరంతా ఏటా దాదాపుగా 1.50 లక్షల మెట్రిక్టన్నుల ఉచిత బియ్యం తీసుకుని రేషన్మాఫియాకు ఇస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. ఇంతటితో ఆగకుండా ఆయా సంక్షేమ శాఖలో పలు పథకాలు పొందడంతో పాటు, పిల్లల చదువుల కోసం రుణం తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవడంలో ముందు వరుసలో ఉన్నారు. రేషన్బియ్యంతో వచ్చే ఆదాయంతో పాటు ప్రభుత్వ పథకాలు అప్పన్నంగా పొందినట్లు ఆరోపణలున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం**

బీఆర్ఎస్పాలనలో అడ్డగోలుగా కార్డులు మంజూరు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ప్రభుత్వంలో కూడా కోటీశ్వరులు రేషన్కార్డులను దర్జాగా పొందారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నవారి ఇంటింటికి వెళ్లి పరిశీలిన చేసిన మండలంలోని అధికారులు ముడుపులు ముట్టగానే చేతులు దులుపుకున్నట్లు తేలింది. ఇటీవలే కేంద్ర ఆహార, పంపిణీ శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో 1.40 లక్షల రేషన్కార్డులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. కేంద్రం గుర్తించిన జాబితాను ఇప్పటికే తెలంగాణ పౌరసరఫరాల శాఖకు పంపినట్లు తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందిన వారికి నోటీసులు జారీ చేసి, ఎందుకు తొలగిస్తున్నారో కూడా వివరించాలని పేర్కొంది. దీంతో జిల్లా పౌరసరఫరాల అధికారులు ఆ దిశగానే చర్యలకు సిద్ధమవుతున్నారు.

## 6 గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా







**అమలు చేయలేదని నేను నిరూపిస్తా... సీఎం పదవికి రాజీనామా చేస్తావా?**

**కేరళ మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటించేందుకు సిద్ధమా?**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్**

**అబద్ధాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా**

**బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ముఖ్యమంత్రి చెప్పిన అబద్ధాలే ప్రధాన కారణమని వ్యాఖ్య**

**కేరళకు రేవంత్ రెడ్డి వెళ్లింది కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే**

**రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్ధాలే కేరళలో మళ్లీ కాంగ్రెస్ ను ఓడించబోతోంది**

**కేరళ ప్రజలతోపాటు మీడియాకు అప్పీల్ చేస్తున్నా... ఒక్కసారి తెలంగాణకు రండి**

**6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయండి**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు తెలంగాణలో అమలవుతున్నాయని చెప్పడం పచ్చి అబద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అబద్ధాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. "సీఎంగారు... కేరళ మీడియాను వెంట బెట్టుకుని తెలంగాణలో ఏ గ్రామానికైనా వెళదాం. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్లు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా పైసలు ఇస్తున్నట్లు మీరు నిరూపిస్తే నేను వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తా. పై వాటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని నేను నిరూపిస్తా. మీరు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతారా?"అంటూ సవాల్ విసిరారు. ఈరోజు హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు స్థల పరిశీలనుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. ఏమన్నారంటే.... అబద్ధాలాడటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు. గతంలో బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డే. స్టార్ క్యాంపెయినర్ గా ఆయా రాష్ట్రాలకు వెళ్లిన రేవంత్ రెడ్డి తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని, వచ్చి పరిశీలించాలని చెప్పారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాతపెట్టారు. ఇప్పుడు కేరళలో కూడా మళ్లీ 6 గ్యారంటీలను తెలంగాణలో అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలాడుతున్నారు. నిజానికి సీఎం రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లింది మూటలు అప్పగించడానికే తప్ప చేసిందేమీ లేదు. రేవంత్ రెడ్డి గుండెపై చేయివేసుకుని చెప్పాలి. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా పైసలు ఇచ్చావా? స్పష్టం చేయాలి. రైతులకు రైతు భరోసా పైసలు కూడా ఎకరానికే పరిమితం చేసి ఊరించి ఊరించి సంపుతున్నారు. అంతెందుకు ఉద్యోగ విరమణ చేసిన వాళ్లకు పెన్షన్ బెన్ ఫిట్స్ ఇవ్వడం లేదు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదు. ఈ సందర్భంగా హుజూరాబాద్ గడ్డపైనుండి సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేస్తున్నా... తెలంగాణలో ఏ గ్రామానికైనా వెళదాం. అవసరమైతే కేరళ మీడియాను కూడా తీసుకొద్దాం. ఏ గ్రామంలోనైనా మహిళలకు నెలనెలా రూ.2500లు ఇస్తున్నావని ప్రూవ్ చేస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేస్తా. నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు, ఆసరా పెన్షన్ పెంపు, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా ఇచ్చినట్లు రుజువు చేసినా నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా... పై పథకాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని నేను నిరూపిస్తా.... ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా? దమ్ముంటే నా సవాల్ కు అంగీకరించాలి. కేరళ ప్రజలతోపాటు అక్కడి మీడియాను కోరుతున్నా. వాస్తవాలను తెలుసుకుని ప్రజలకు వివరించాలని విజప్తి చేస్తున్నా.

## గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహంలి**

**తెలంగాణ గౌరవంపై దాడి చేసినట్టే**

**ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్ర, కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపాటులి**

**నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి, పోలీసులకు డిమాండ్**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**





గజ్వేల్‌లోని ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె, చంద్రశేఖర రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి చేసినట్టేనని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షాలపై దాడులు వెంటనే ఆపాలి తెలంగాణ గౌరవాన్ని కాపాడాలి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

## మహనీయుల జన్మించిన నెల సేకరణ వ్యాసకర్త ఎం. శ్రీనివాస్ కుమార్



ఈ ఏప్రిల్ నెల మహనీయులు జన్మించిన నెలగా ప్రసిద్ధి చెందింది. పండుగ నెల లాగా ఏప్రిల్ నెల మహనీయులకు జన్మనిచ్చిన నెలగా మనమందరము గుర్తించాలి. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కొరకు హార్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారత ఉప ప్రధాని భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జన్మించిన నెల 5 ఏప్రిల్ . ఇతను నిన్న వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారు. అంటరానితనము విపక్షాలపై అలుపెరుగని పోరాటం చేసి లాలూ దిక్కుల దశ దిశలను మార్చి ఓటు హక్కును కల్పించి ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణానికి రాజ్యాంగ నిర్మాత ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 14 ఏప్రిల్ నా జన్మించారు. ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డారు. అక్షరం కొందరికి కాదని అక్షర జ్ఞానం అందరికీ అని ఆకాంక్షించి ఆచరించి భారతదేశ మొదటి సామాజిక ఉద్యమకారుడు మానవ హక్కుల కొరకు పాటుపడిన నేత శూద్రులకు అతిశూద్రులకు పాఠశాలలు నెలకొల్పి విద్యావ్యాప్తికి అహర్నిశలు కృషి చేసిన మహానేత మహిళా విద్యాభివృద్ధి కొరకు కృషిచేసి తల భార్యనే భారత దేశపు మొదటి ఉపాధ్యాయురాలినిగా తీర్చి దిద్దిన వ్యక్తి సత్యాన్ని సత్యంగాను అసత్యాన్ని అసత్యంగానూ తెలుసుకోవడమే నిజమైన విద్యా అని సత్యశోధన సంస్థ ఏర్పాటు చేసిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జన్మించిన నెల ఏప్రిల్ కావడం ఈ మహనీయులు భారత దేశంలో అనేక సంస్కరణలు సాంఘిక అసమానతలను తొలగించి సమ సమాజ నిర్మాణానికి తమ జీవితమంతయు విశేషంగా కృషి చేసిన మహనీయులు జన్మించిన నెల ఏప్రిల్ కావడం చాలా విశేషమైన నెల ఇలాంటి మహనీయులు అందరూ ఈనెల ఏప్రిల్ లో జన్మించడం ద్వారా మహనీయులు జన్మించిన నెలగా భారతీయులు గర్వపడతారు. ఆ మహనీయులు భారత పౌరులలో హక్కులు కల్పించి జీవితంలో వెలుగులు నింపిన మహనీయులు పుట్టిన నెల గా అభివర్ణించుకుంటూ ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటూ ఆ మహనీయుల ఆశయ సాధన నేలగా జరుపుకుందాం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## అభిమానులకు గుడ్ న్యూస్.. 'జైలర్ 2'పై రజనీకాంత్ బిగ్ అప్‌డేట్

సూపర్ స్టార్ రజనీకాంత్ తన చిత్రం 'జైలర్ 2'పై కీలక అప్‌డేట్ ఇచ్చారు. శనివారం ఎయిర్‌పోర్ట్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉందని వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ త్వరలోనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. 2023 ఆగస్టులో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'జైలర్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. తొలి భాగం విజయంలో కీలక పాత్ర పోషించిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ సీక్వెల్‌కు కూడా సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో రమ్యకృష్ణ, మిర్నా మీనన్ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, తమిళ నటుడు విజయ్ సేతుపతి కూడా ఈ సీక్వెల్‌లో నటించినట్లు సమాచారం. దీంతో 'జైలర్ 2'పై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే ఎన్నికల గురించి ప్రజలకు ఏం చెబుతారని మీడియా అడగ్గా, రజనీకాంత్ కేవలం నవ్వుతూ ఆ ప్రశ్నకు సమాధానం దాటవేశారు. లోకనాయకుడు కమల్ హాసన్‌తో కలిసి నటించబోయే సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందని ప్రశ్నించగా, ఆ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో మొదలవుతుందని స్పష్టం చేశారు.

## సినిమాలకు రివ్యూలు రాసేవారిపై జీవిత రాజశేఖర్ ఆగ్రహం

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, సీనియర్ హీరో రాజశేఖర్ కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ యాక్షన్ డ్రామా 'బైకర్' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఏప్రిల్ 3న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటి, నిర్మాత జీవిత రాజశేఖర్ రివ్యూయర్లపై చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. 'బైకర్' సినిమా విజయోత్సవ సభలో జీవిత రాజశేఖర్ సినిమా రివ్యూల తీరుపై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. సినిమా విశ్లేషణల విషయంలో రివ్యూయర్లు అనుసరిస్తున్న ధోరణిని జీవిత తప్పుబట్టారు. "సినిమాలో సెంటిమెంట్ ఎక్కువగా ఉంటే మెలోడ్రామా అని తీసిపారేస్తారు. అదే స్టైలిష్‌గా తీస్తే డెప్త్ లేదని అంటారు. అసలు ఏది నమ్మాలో మాకు అర్థం కావడం లేదు. సినిమా ఎలా తీయాలో ఇక రివ్యూయర్లనే అడుగుదామా అనిపిస్తోంది" అంటూ మండిపడ్డారు. ఒక సినిమా వెనుక వందలాది మంది కష్టం, కోట్లాది రూపాయల పెట్టుబడి ఉంటుందని జీవిత గుర్తుచేశారు. రివ్యూలు చూసి నిర్ణయించుకోకుండా, ప్రేక్షకులు స్వయంగా థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "నేను 'బతుకు జట్కాబండి' వంటి షోలు చేసినప్పుడు ఎన్నో వాస్తవ ఎమోషన్స్ చూశాను. 'బైకర్' సినిమాలో శర్వానంద్, రాజశేఖర్ గారు తమ కళ్లతోనే ఆ భావోద్వేగాలను అద్భుతంగా పలికించారు" అని కొనియాడారు. షూటింగ్ ప్రారంభం నుంచి యూనిట్‌తో పాటే ప్రయాణించానని, దర్శకుడు అభిలాష్ రెడ్డి పడిన కష్టం తనకు తెలుసని, అందుకే థియేటర్‌లో కనురెప్ప వేయకుండా సినిమా చూశానని ప్రశంసించారు. చివరగా ఆమె ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు. ఎవరితోనైనా మనస్పర్థలు ఉంటే మనసు విప్పి మాట్లాడుకోవాలని, ఎవరినీ దూరం పెట్టకుండా అందరితో సంతోషంగా ఉండటమే అసలైన జీవితమని పేర్కొన్నారు.





## టోక్యోలోని క్రంచీరోల్ యానిమే అవార్డు వేడుకలో ప్రజెంటర్‌గా రష్మిక మందన్న

ప్రముఖ సినీ నటి రష్మిక మందన్న టోక్యోలో జరగనున్న క్రంచీరోల్ యానిమే అవార్డు-2026 ప్రదానోత్సవంలో పాల్గొనున్నారు. జపనీస్ యానిమేషన్‌కు సంబంధించిన పేరుగాంచిన ఈ వార్షిక వేడుకకు ఆమె ప్రజెంటర్‌గా ఖరారయ్యారు. రష్మిక ప్రజెంటర్‌గా హాజరు కావడం ఇది రెండోసారి. మొదటిసారి 2024లో హాజరయ్యారు. భారత్ నుంచి ఈ అవార్డుల వేడుకకు వెళ్లిన మొదటి సినిమా సెలబ్రిటీగా నిలిచారు. క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలోని గ్రాండ్ ప్రిన్స్ హోటల్ షిన్ టకనావాలో జరగనుంది. ఈ వేడుక కోసం వివిధ దేశాలకు చెందిన తారలతో కూడిన ప్రజెంటర్ల జాబితాను రూపొందించారు. జపనీస్ నటి అసుకా సైటో, మెక్సికన్ గాయని మరియు నటి డానా, ప్రఖ్యాత కాస్‌ప్లేయర్ ఎనాకో, ఆస్ట్రేలియన్ గాయని మరియు గేయరచయిత్రి హన్నా బాంగ్, నటి కసుమి అరిమురా, నటి నానాసే నిషినో, హాలీవుడ్ నటుడు విన్‌స్టన్ డ్యూక్‌లతో కూడిన మొదటి విడత ప్రజెంటర్ల జాబితా బృందంలో రష్మిక మందన్న కూడా చేరారు. జపాన్ యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, వాటిలో సత్తా చాటిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు క్రంచీరోల్ యానిమే అవార్డులు ఇస్తారు. ప్రజెంటర్లుగా వీరంతా వేదికపై విజేతల వివరాలను ప్రకటించి, వారికి అవార్డులను అందజేస్తారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com